మరో ప్రజా సంకల్పం

బుధవారం, 25 నవంబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 5

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

టీడీపీ డీఎన్‌ఏ రౌడీయిజం!

మంత్రుల నుంచి ఎమ్మెల్యేల దాకా రౌడీయిజమే

స్థానిక ఎన్నికల్లో ఎదుటివాడు నిలబడకూడదట.. ఇక ఎన్నికలెందుకు?

ఎదుటివాడు పోటీలో నిలబడకూడదు.. నామినేషన్ వేయడానికి కూడా రాకూడదు.. పత్రాలు లాగేసుకోవాలి, చించేయాలి, తరిమేయాలి, దాడులు చేయాలి.. హెచ్చరించాలి.. రౌడీయిజం, గూండాయిజం చేయాలి. ఏం చేసినా మనకు అడ్డు ఎవరూ రాకూడదు.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఇదీ పచ్చపార్టీ నేతల తీరు. మైకులు చేతపట్టుకుని బహిరంగంగా రౌడీయిజం చేస్తామంటూ మంత్రులే స్వయంగా హెచ్చరికలు చేస్తూ పేట్రేగిపోతుంటే ఇక కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు ఏరకంగా తయారవుతారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు పార్టీ నేతల దౌర్జన్యకాండ, రౌడీయిజం వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. దుర్మార్గపు వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.

- ప్రజాస్వామ్యానికి పాతరేస్తూ పట్టపగలు పచ్చ గూండాయిజం
- మేం కొడితే కేసు ఉండదు.. మీరు కొడితే కేసుంటుందన్న టీడీపీ ఎమ్మెల్యే ఉగ్ర
- ఎగబడి ఆపండి.. నామినేషన్ వేయనీకి లేదంటూ మాధవీరెడ్డి బరితెగింపు
- రౌడీయిజం చేయాలంటూ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి బహిరంగ వ్యాఖ్యలు
- బూత్‌ల్లోకి రావొద్దంటూ వెంకటగిరి ఎమ్మెల్యే హెచ్చరికలు
- కష్టపడి రిగ్గింగ్ చేశామంటూ అనంతలో పచ్చనేత కామెంట్లు
- మాకు ఓటేయకుంటే ఉద్యోగాలు ఊడుతాయని సత్యకుమార్ బెదిరింపులు
- గూండాయిజమే చేస్తామంటూ పరిటాల సునీత అనుచరుల హల్‌చల్
- వెన్నుపోటు పార్టీకి ఎన్నికల్లో పోటీ అంటే అంతభయమా?
- ప్రత్యర్థి పార్టీపై ఈ దౌర్జన్యకాండ ఏంటి? అహంకారింపులేంటి?
- ప్రజాస్వామ్యంలో ఉన్నామా? పచ్చస్వామ్యంలో ఉన్నామా?
- రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైన టీడీపీ గూండాయిజం
- టీడీపీ నేతల రౌడీయిజం హెచ్చరికలను ప్రజలు గమనించాలి



- పోలీస్ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థలు కళ్లు తెరవాలంటున్న విశ్లేషకులు
- లేకపోతే రేప్పొద్దున ఎన్నికలనేవి జరగవని, బలప్రదర్శనలే ఉంటాయన్న ఆందోళన

- మిగతా 2,3 పేజీల్లో..

టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల రౌడీయిజం ఇదిగో..

ఎగబడండి.. నామినేషన్ పడనీకి లేదు



జమీల్ వస్తున్నాడా.. జమీల్ వస్తుండగానే ఎగబడండి.. ఆ నామినేషన్ పడనీకి లేదు. ఏముండదు ఆడ.. పడన్నా జరగనీ.. పడనీకి లేదు.ఆమె ఉందా ఇంకా.. ఓకే. ఎగబడి.. నిలబడి ఆపండి. ఆడొల్లొచ్చినా, మగోల్లొచ్చినా ఎవరొచ్చినా పడనీకి లేదు. ఇది నీకు ఛాలెంజ్.

- కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి

రౌడీయిజం చేయాలి



మా రాయచోటిలో కూడా తెలుగుదేశం 20 ఏళ్ల చరిత్రలో మున్సిపాలిటీ పుడితే, ఒకప్పుడు నేను ఒక సీటు కోసం రాయచోటిలో కొట్లాడాను. ఇప్పుడు 44 వార్డులు గెలిపించుకున్నాం. అలాగే 68 ఎంపీటీసీలుంటే, 68 ఎంపీటీసీలూలు గెలిచాం. సర్పంచులు అయితే కుప్పం, మంగళగిరిని మించిపోయినా నేను. 72 గెలిచా, 85కు. ఇంకా 11 ఉన్నాయి. అన్నీ గెలుస్తాం 26వ తేదీ పోలింగ్‌లో. ఏదో గొప్పగా చెప్పడం లేదు, ఇది రౌడీజం అని ఎదుటోడు అంటాడు. నేను అనేది ఒకటే, మనము అన్నీ చేయాలి, రౌడీజం చేయాలి, మంచి చేయాలి, చెడ్డ చేయాలి. ఎదుటివాడు నిలబడకూడదు. అలా చేసి చూపించాం.

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

మీరు కొడితే కేసుండదు.. వాళ్లు కొడితే కేసు ఉంటుంది



ఆ ఉద్యోగాలు మనతో ఉన్నవాళ్లకు వేస్తే వాళ్లకు ఇస్తాం. రేపు సీఎం రిలీఫ్ ఫండ్ గానీ, ఇంకే పని అయినా, ఏది కానీ ఉండదు. ఒకటే గుర్తుపెట్టుకోండి, మీరు కొడితే కేసు ఉండదు, వాళ్లు కొడితే కేసు ఉంటుంది. అర్థమైందా? మీరు.. వాళ్లు భయపెడుతున్నారు, వీళ్లు భయపెడుతున్నారు అనగానే.. పోలీసు వాళ్లు, ప్రభాకర్ మామయ్య ఏం చెబితే అది జరుగుద్ది. అది నేను చెప్పేశా ఆల్రెడీ.

- కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

రేపు ఎవడు వస్తాడు.. ఎవడూ రాడు



నా మాట విను. నీకు ఎంత గౌరవంగా చూస్తానో చూస్తుండు. దీని వల్ల వచ్చేసింది ఏమీ లేదు.నా మాట విను. సింగిల్ మాట. డిస్కషన్ వద్దు. నా మాట గౌరవించు నీ ఇబ్బందులన్నీ తీర్చే బాధ్యత నేను తీసుకుంటాను. ఇంక అందులో సందేహం లేదు.ఎవరు చెప్పినా వినను.డైరెక్ట్ నీకు మాట్లాడతాను.దీని వల్ల నీకు వచ్చిందేమీ లేదు కదా. భవిష్యత్తు అంతా మనమే కదా. ఇంకొకడు రేపు వస్తాడేటి? ఎవడూ రాడు కదా? ఆలోచించే టైమ్ కూడా లేదు. ఇవన్నీ ఒక్కరోజే ఉంటాయి. రేపటి నుంచి ఏమీ ఉండదు ఇంక.

- మంత్రి అచ్చెన్నాయుడు బెదిరింపులు